సర్వే పూర్తి.. త్వరలో ఎంపిక

- బీసీలకు రూ.లక్ష సాయానికి క్షేత్రస్థాయిలో పూర్తయిన దరఖాస్తుదారుల సర్వే
- కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ నేతృత్వంలో జరుగనున్న లబ్ధిదారుల ఎంపిక
- నియోజకవర్గంలో 300 మందికి అందనున్న ప్రభుత్వసాయం


తిరుమలగిరిలో దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్న అధికారులు

తిరుమలగిరి : బీసీ కుల వృత్తిదారుల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం అందించేందుకు శ్రీకారం చుట్టింది. మున్సిపాలిటీ, మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఈ పథకం కోసం పలువురు దరఖాస్తులు చేసుకున్నారు. తిరుమలగిరి మండలంలో 630, మున్సిపాలిటీలో 783 దరఖాస్తులు వచ్చాయి. దీంతో మండలంలో ఎంపీడీఓ, మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. జూన్ 30 నుంచి దరఖాస్తుల పరిశీలన మొదలైంది. దరఖాస్తుదారుల వయస్సు, గతంలో బీసీ కార్పొరేషన్ లోన్ తీసుకున్నారా?.. కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారా?.. దరఖాస్తుదారులు స్థానికంగా ఉంటున్నారా?.. వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్నారు. గురువారం సర్వే పూర్తయింది. సర్వే ఆధారంగా గుర్తించిన 843 మంది వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి హార్డ్ కాపీలను జిల్లా బీసీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించనున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి ఆర్థికసాయం మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించనుంది. ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను మండల, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ కార్యాలయాల్లో సమర్పించనున్నారు. అనంతరం ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే ప్రభుత్వం నిర్ణయించిన బీసీలలోని 15 కులాల వారే కాకుండా ఇతర కులాల వారు కూడా దరఖాస్తులు చేసుకున్నారు. దీంతో 127 అప్లికేషన్లు పెండింగ్‌లో పెట్టినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు లక్ష రూపాయల ఆర్థికసాయం కోసం దరఖాస్తుదారులు పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. ప్రతి నెలా 15వ తేదీన ఆర్థికసాయం పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

సర్వే పూర్తయింది



రూ.లక్ష ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించేందుకు క్షేత్ర స్థాయిలో చేపట్టిన సర్వే పూర్తయింది. ప్రతి దరఖాస్తుదారుడి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించాం. అర్హుల జాబితాను జిల్లా స్థాయి అధికారులకు పంపించాం. – ఉమేష్‌చారి, ఎంపీడీఓ, తిరుమలగిరి

'విగ్రహావిష్కరణ'ను విజయవంతం చేయాలి


మంత్రిని కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

భానుపురి (సూర్యాపేట): స్వాతంత్ర్య సమరయోధుడు, వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రసేన్ గుప్తా విగ్రహ పునఃఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాజా, ఆ సంఘం పూర్వ పట్టణ అధ్యక్షుడు బ్రహ్మాండ్లపల్లి మురళీధర్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రవి మహల్‌లో మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించబడిన కేసీ గుప్తా విగ్రహం రోడ్ల విస్తరణతో తొలగించినందున మళ్లీ మంత్రి జగదీష్‌రెడ్డి చేతులమీదుగా ఈనెల 16న ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. అనంతరం సుమంగళి ఫంక్షన్ హాల్‌లో సమాజ సేవకులు వనమా వెంకట్రామయ్య, గుండా వెంకటప్పయ్య సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మాశెట్టి అనంత రాములు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉప్పల ఆనంద్, నవరాల సత్యనారాయణ, తోట శ్యాం ప్రసాద్, మీలా వంశీ, రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మీకాంత్, గోపారపు రాజు, బోనగిరి విజయ్ కుమార్, గుండా శ్రీదేవి, రాచకొండ శ్రీనివాస్, బొల్లం సురేష్, కలకోట లక్ష్మయ్య అనిత, బెలిదే శ్రీనివాస్, మిరియాల రాంమూర్తి, చల్లా లక్ష్మీ ప్రసాద్, బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్ల పంపిణీ

నాగారం : ఈటూరు లో ఫైలేరియా మర్బిలిటీ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగంగా ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు డిజబులిటి మేజేజ్‌మెంట్ కిట్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బోదకాలు సమస్య క్యూలెక్స్‌దోమ కుట్టడం ద్వారా వస్తుందన్నారు. వ్యాధిసోకిన వారు జాగ్రత్తలు పాటించి బోధకాలు పెరగకుండా చూసుకోవాలని సూచించారు. ఇంటింటికీ తిరిగి వ్యాధిగ్రస్తులకు సబ్బులు, బకెట్లు, జగ్గు, ఆయింట్‌మెంట్, టబ్బు, టవల్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పేరాల ఉమారాణి, పేరాల మంజుల, బండి స్వరూప ఆశలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అపోలో హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

సూర్యాపేట : అపోలో హాస్పిటల్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చిన్న పిల్లలకు గుండె సంబంధిత వ్యాధులపై శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ హర్షవర్ధన్ హాజరై మాట్లాడారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించిందని అన్నారు. గుండె వ్యాధితో బాధపడుతున్న పిల్లలను జిల్లా నలమూలల నుంచి తల్లిదండ్రులు తీసుకొని వచ్చి వైద్యపరీక్షలు చేయించారన్నారు. 33 మందికి ఆపరేషన్ అవసరమని, అతి త్వరలో ఉచిత ఆపరేషన్లు నిర్వహించబడతాయని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సునీల్ కుమార్ స్పైన్, డాక్టర్ అమోల్ గుప్తా, డాక్టర్ ప్రత్యూష, సింధు, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ మురళీధర్ రెడ్డి, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్లు కళ్యాణ్ చక్రవర్తి, చంద్రశేఖర్, సాహితి, డాక్టర్ సంధ్య, పాల్గొన్నారు.

వివక్ష చూపిన వారిపై చర్య తీసుకోవాలి

మద్దిరాల : దళిత నాయకులపై చిన్న చూపు చూస్తున్న బీజేపీ అధినాయకులపై పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర సెక్రటరీ వంగూరి రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు చేస్తున్న అన్యాయంపై బీజేపీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు మండల కేంద్రంలో నిరసనకు పిలుపు నివ్వగా పలువురు బీజేపీ అధినాయకులు అవమాన పర్చారని అన్నారు.

నేడు న్యాయ విజ్ఞాన సదస్సు

ఆత్మకూర్(ఎస్) : ఆత్మకూర్(ఎస్) మండల ప్రెస్ క్లబ్ సహకారంతో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డీఎల్‌ఎస్‌సీ) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శనివారం ఉదయం 11 గంటలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భూపతి రాములు శుక్రవారం తెలిపారు. ఈ సదస్సుకు జిల్లా జడ్జీలు, జ్యూడీషియల్ అధికారులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, సీనియర్ న్యాయవాదులు హాజరై న్యాయ సంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

సూర్యాపేట రూరల్ : గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి జూలై 17న జిల్లా కేంద్రాల్లో నిరసన దీక్షలు, ఆగస్టు 5న హైదరాబాద్‌లో మహాధర్నాకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇమాంపేట గురుకుల పాఠశాలలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ రాములు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ కార్యక్రమంపై అవగాహన

అర్వపల్లి : ఈ నెల 20న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ హర్షద్ కోరారు. శనివారం స్థానిక పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలకు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. 1 నుంచి 19ఏళ్ల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. పాఠశాలలకు వెళ్లి పిల్లలకు మాత్రలు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ చరణ్, ఎంఈఓ బాలు నాయక్, సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ఆత్మకూర్ (ఎస్) : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, మంచినీటితో పాటు మధ్యాహ్న భోజన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంవీఎఫ్ మండల ఇన్‌చార్జ్ వత్సవాయి లలిత డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ సంజీవకు వినతిపత్రం అందించారు. పాఠశాలల్లో సరైన వసతులు లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలల్లో స్కావెంజర్ల ను నియమించాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు నాయిని సైదులు, జయలలిత, తదితరులు పాల్గొన్నారు.

శాకాంబరి దేవిగా వాసవి మాత

భానుపురి : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వాసవి మాత అమ్మవారు శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని కూరగాయలతో అలంకరించారు. అనంతరం లలితా సహస్రనామ పారాయణం, వాసవి పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఉపాధ్యక్షుడు సింగిరికొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు గుండా శ్రీధర్, కృష్ణమూర్తి, తల్లాడ సోమయ్య, చిలుకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి మల్లెల వందన కోరారు. శుక్రవారం జలాల్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ బిచ్చునాయక్, ప్రధానోపాధ్యాయుడు అశోక్, స్వరూపకుమారి పాల్గొన్నారు.

24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో దోపిడీ

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : దేశంలో ఎక్కడా లేనివిధంగా 24 గంటల విద్యుత్ అమలు చేస్తున్నామని చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఏ ఒక్క రోజైనా 24గంటలు విద్యుత్ ఇచ్చిన పాపాన పోలేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విదేశాల్లో ఉన్న రేవంత్ రెడ్డి విద్యుత్ సమస్యపై అక్కడి వారితో చర్చించిన విషయంపై బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి రోడ్ల మీద ధర్నాలు చేయడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. 24గంటల ఉచిత విద్యుత్ అని చెప్పుకొని రూ.60వేల కోట్లు అప్పులు చేశారని ఆరోపించారు. సబ్ స్టేషన్‌లలో లాక్ బుక్ బహిర్గతం చేస్తే తెలంగాణ ప్రభుత్వ అవినీతి, నిజస్వరూపం బయటపడుందన్నారు. విద్యుత్ మంత్రి జగదీష్‌రెడ్డి చెప్పే మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ఉచిత విద్యుత్, ఐకేపీ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, రైతు రుణ మాఫీ లాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ పేటెంట్ హక్కులన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు మద్దతు పలికారు. కార్యక్రమంలో నాయకులు చిలుముల గోపాల్ రెడ్డి, నామ ప్రవీణ్, అరవింద్‌రెడ్డి, మల్సూర్, రమేష్ నాయుడు, స్వామి నాయుడు, బైరు మహేష్, దేవేందర్, మల్లారెడ్డి, భిక్షం నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

చివ్వెంల : పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కె.సాగర్, రాంబాబు, శంకర్, రవి, రాణి, ఉప్పలయ్య, శ్రీను, రేణుక, భిక్షం, క్రిష్ణ నాయక్, సురేష్, నాగ, మంగ్యా తదితరులు పాల్గొన్నారు.


చివ్వెంల : సమ్మెలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

గ్రామ పంచాయతీ కార్మికుల వంటా వార్పు

అర్వపల్లి : తమ ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం అర్వపల్లిలో వంటా వార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషమియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల నిరాహార దీక్షకు శుక్రవారం సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, కర్నాటి కిషన్, చెన్ను రమణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, శ్రీను, మధు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న తొమ్మిదో రోజు సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాప రవికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవ రెడ్డి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.


అర్వపల్లిలో వంటా వార్పు చేస్తున్న పంచాయతీ కార్మికులు


పెన్‌పహాడ్ : పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న సంకినేని

స్వచ్ఛ భారత్‌పై విద్యార్థులకు పోటీలు

పెన్‌పహాడ్ : స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైప్‌లైన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని భక్తాళాపురం గ్రామంలో విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు బ్యాగులు, చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ డీజీఎం అంకయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బ్యాగులు, చెత్త డబ్బాలు పంపిణీ చేస్తున్న హెచ్‌పీసీఎల్ డీజీఎం అంకయ్య

ప్రభుత్వ పథకాలపై కళాజాతా


రావులపల్లిలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక సారథి బృందం సభ్యులు

అర్వపల్లి : తెలంగాణకు హరితహారంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో శుక్రవారం అర్వపల్లిలో ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాగి నాగయ్య, కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామస్తులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో తెలంగాణ సంస్కృతిక సారథి బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్, సభ్యులు గంట భిక్షపతి, మాగి శంకర్, వేముల శ్రవణ్, ఈర్ల సాయి, పల్స నిర్మల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, ఇందిరా, ప్రియదర్శిని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

అర్వపల్లి : 2023–24 విద్యాసంవత్సరానికి గాను ఓపెన్‌స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్ ఓపెన్‌స్కూల్ కోఆర్డినేటర్ జెల్లా ప్రసాద్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎస్.మల్లారెడ్డి తెలిపారు. ఆగస్టు 10 వరకు ప్రవేశాలకు గడువు ఉందని, ఇతర వివరాలకు 9848847273 నంబరును సంప్రదించాలని కోరారు.

దళితులను దగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం దళితులను దగా చేస్తోందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అంజేసి మాట్లాడారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇవ్వాలని, డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అన్నారు. కుల వృత్తులకు రూ.5వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరేష్, రమేష్, శ్రీహరి, లక్ష్మణ్, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం తిరుమలగిరిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు దంతాలపల్లి సోమయ్య, అంజయ్య, ధీన్‌దయాళ్, బంగారాజు, శ్రీనివాస్‌రెడ్డి, కె.సోమయ్య, సుభాష్‌రెడ్డి, సోమిరెడ్డి, వీరన్న, నరేష్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇవ్వాలి

అర్వపల్లి : అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని బీజేపీ దళితమోర్చా రాష్ట్ర నాయకుడు శతకోటి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ దళితమోర్చా ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు. దళితబంధు ఎంపిక ప్రక్రియను కలెక్టర్ ఆధ్వర్యంలో పూర్తిచేయాలని కోరారు. అర్హులైన పేద ఎస్సీలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని, డప్పుకొట్టే, చెప్పులు కుట్టే వారికి నెలకు రూ.5 వేల చొప్పున పింఛన్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళితమోర్చా మండల అధ్యక్షుడు తిమ్మిడి లింగయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, జిల్లా నాయకుడు కూర శంకర్, తదితరులు పాల్గొన్నారు.


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో..

అర్హులందరికీ దళిత బంధు అమలు చేయాలి

నూతనకల్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, మద్ది సంజీవరెడ్డి, బొల్క కుమార్, బ్రహ్మాండ్లపల్లి మధు, పాల్వాయి వెంకటమల్లు, జక్కుల ఉప్పలయ్య, కె.వెంకటేశ్వర్లు, మారగాని ముత్తయ్య, వీరబాబు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసం చేస్తున్న బీఆర్ఎస్


మద్దిరాలలో..

మద్దిరాల : బీఆర్ఎస్ పార్టీ మాయ మాటలతో దళితులను మోసం చేస్తోందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. ప్రభుత్వం దళితులకు చేస్తున్న అన్యాయానికి నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కాప రవికుమార్, ఎస్సీ మోర్చా జాయింట్ సెక్రటరీ వంగూరి రమేష్, మండల అధ్యక్షుడు భూతం సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జలగం అచ్చయ్యగౌడ్, వడ్డాణం కిరణ్‌కుమార్, దండ శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

తుంగతుర్తి : సీఎం సహాయనిధిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం గానుగుబండ గ్రామంలో గ్రామానికి చెందిన కట్ల వసంతకు రూ.28,000, వెంపటి గ్రామానికి చెందిన శివకు రూ.18,000ల చొప్పున మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నల్లు రామచంద్రారెడ్డి, అబ్బగాని పద్మ, సత్యనారాయణ, నాయకులు గుండగాని రాములుగౌడ్, నవీన్, వెంకన్న, నాగయ్య, యాకయ్య, దుర్గయ్య, శ్రీనివాస్, శ్రీహరి, మల్లయ్య, ప్రవీన్, అశోక్, హరీష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత


రెడ్డిగూడెంలో మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10లక్షల చెక్కు అందజేస్తున్న వెంకటేశ్వర్

మద్దిరాల : మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బెడిద సతీష్ ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఆయనకు టాటా ఏఐజీ ఇన్సూరెన్స్ నుంచి మంజూరైన రూ.10 లక్షల బీమా చెక్కును శుక్రవారం మృతుడి భార్య శ్రీలతకు పోస్టల్ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రూ.399తో పోస్టాఫీస్‌లో ఈ స్కీంకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ గాని సురేష్, ఐపీబీ చీఫ్ మేనేజర్ భాస్కర్ నాయక్, ఐపీపీబీ సీనియర్ మేనేజర్ బి.కళ్యాణ్, ఎం.మురళి, ఆంజనేయులు, పులి గౌతమ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు

ఆత్మకూర్ (ఎస్) : మండలంలోని దాచారం, పొట్టి సూర్యాతండా, తుమ్మలపెన్‌పహాడ్, బొప్పారం, శెట్టిగూడెం, ఏపూరు, నశీంపేట తదితర పాఠశాలల్లో శుక్రవారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ సేకరణ, మహాసభల విరాళాల సేకరణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగయ్య మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా ఉద్యమిస్తున్న సంఘం డీటీఎఫ్ అని అన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.అంతయ్య, కె.వెంకన్న, యోగానంద్, కోటయ్య, వెంకటేశ్వర్లు, నాగార్జున, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


తుమ్మలపెన్‌పహాడ్ పాఠశాలలో సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

18న ఓపీఎస్ సంకల్ప యాత్ర

సూర్యాపేట టౌన్: ఈ నెల 18న సూర్యాపేటలో తలపెట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌కుమార్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సంకల్ప రథయాత్ర పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్టు గోపి, ధరావత్ స్వప్న, జ్యోతిర్మయి పాల్గొన్నారు.

సంకల్ప యాత్రను జయప్రదం చేయాలి

తిరుమలగిరి : పాత పెన్షన్ సాధన కోసం తెలంగాణ సంకల్ప రథ యాత్ర నిర్వహిస్తున్నట్లు సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యక్షుడు ఎంఏ.హకీం తెలిపారు. శుక్రవారం తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాత పెన్షన్ పునరుద్ధరణ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్త పెన్షన్ వల్ల ఉపాధ్యాయుల కుటుంబాలు అత్యంత దయనీయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, ప్రధానోపాధ్యాయుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు వీరన్న, వెంకన్న, జానయ్య, యాదగిరి, రవీందర్, లక్ష్మీనర్సయ్య, వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, ఎల్లయ్య, భాస్కర్, ఉపేంద్ర, రాజేశ్వరి, మంగతాయమ్మ, అన్నపూర్ణ, సత్యనారాయణ, నర్సింహ, నీరజ, అండాలు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు


తిరుమలగిరిలో..

ఈవీఎంలపై అవగాహన

నూతనకల్ : ఈవీఎంల పనితీరుపై ఓటర్లకు మండల కేంద్రంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్ మాట్లాడారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీప్యాడ్‌ల పనితీరుపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని అన్నా రు. ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్య, ఆర్ఐ సుప్రజ, వీఆర్ఏలు జహంగీర్, సుధాకర్, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్‌పాస్‌లు అందజేత

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 100 మంది విద్యార్థులకు తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ శుక్రవారం తన సొంత ఖర్చులతో ఉచితంగా బస్‌పాస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, విలేజ్ బస్ ఆఫీసర్ అనంతుల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి

తిరుమలగిరి : తాటిపాముల, నందాపురం గ్రామాల నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఈ రెండు గ్రామాల నుంచి ప్రతిరోజు అర్ధరాత్రి 12 గంటల నుంచి 6 గంటల వరకు వందల ట్రాక్టర్ల ఇసుక అక్రమ రవాణా సాగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా ను అడ్డుకొని అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టుకోవడం లేదని ఆరోపించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు, ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

గ్రామాలను అభివృద్ధి చేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలతో గ్రామాలను అభివృద్ధి చేయాలని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులకు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.